ప్రత్యక్ష ప్రయోగాలు

వాని ప్రాముఖ్యత

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

17 వ శతాబ్దంలో ఆధునిక శాస్త్రజ్ఞులకు పునాది ఏర్పడింది. దానికి కారణం శాస్త్ర విజ్ఞానాన్ని సంపాదించే పద్ధతులలో కలిగిన మార్పే. ఈ మారిన దృక్పథాన్ని వివరంగా నిర్వచించినవాడు ఫ్రాన్సిస్ బేకన్. ఈయన నిర్వచనం మనకీనాడు విడ్డూరంగా కనుపడుతుంది. కాని ఆనాడు ఆయన శాస్త్ర జ్ఞానాన్ని తాత్వికుల వైఖరినుంచి కాపాడటానికి కొన్ని విషయాలు చెప్పాడు బుద్ధిజ్ఞానాన్ని సూక్ష్మతగాని, యుక్తిగాని అవసరం లేదని ఆయన అన్నాడు సత్యాన్వేషి తను మనస్సును నిర్మలంగా ఏ సిద్ధాంతాలూ లేకుండా ఉంచుకుని విషయ సేకరణ చెయ్యాలని ఆయన సిద్ధాంతీకరించాడు. ప్రయోగాలకు ఆయన ప్రాముఖ్యం ఇచ్చాడు.

ఫ్రాన్సిస్ బేకన్ (1561-1626) గొప్ప సాహితీపరుడు. తన సిద్ధాంతాల ప్రకారం ప్రయోగాలూ, పరిశోధనలూ జరగటానికి ఒక గొప్ప భవనం వుండాలని ఆయన దేశిన సూచన చాలామందిని ఆకర్షించింది ఇలాటి కేంద్రాలూ, పరిషత్తులూ స్థాపన చెయ్యటానికి చాలా యత్నాలు జరిగాయి. ప్రసిద్ధ ఆంగ్లకవి మిల్టన్ కూడా ఇదేవిధమైన సూచన చేశాడు. అయితే అది బ్రిటనుకు రాజకీయంగా మంచిరోజులు కావు. అంత్యుద్ధం ఈ యత్నాలకు భంగం కలిగించింది. అయితే ఒకరకం రక్తపాతం జరుగుతుండగానే ఇంకొకవంక కొద్ది సంఖ్యలో మేధావులు కొందరు శాస్త్రజ్ఞానాభిలాషతో చిన్న చిన్న మూకలుగా సమావేశం కాసాగారు ఈ మూకలనుంచే రాయల్ సొసైటీ ఉత్పన్నమయింది.

రాయల్ సొసైటీ ఏర్పాటుకు పూర్వం ఈ శాస్త్రవేత్తల పరిస్థితి గమనించినట్లయితే వారి ఉద్యమం ఎలాటి ప్రతిబంధకాలమధ్య పురోగమించిందో తెలుస్తుంది మొదట్లో వీరి సమావేశాలు చీప్‌సైడ్‌లో ఒక మూసివున్న ఇంట్లో జరిగేవి. సమావేశాలలో మతంగాని, రాజకీయాలు గాని, వార్తలుగాని చర్చించటానికి వీల్లేదు. సభ్యులలో రాబర్ట్ బాయిల్ కూడా ఒకడు అందరికన్న చిన్నవాడు. తమ సభకు ఆయన "అదృశ్య పరిషత్తు" అని పేరు పెట్టాడు. కాని "కామన్వెల్త్" తొలి రోజులలో పార్లమెంటు విశ్వ విద్యాలయాలను "క్షామన" చేసేసింది అందుమూలంగా అనేకమంది మేధావులు ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయంనుంచి లండను వెళ్ళిపోయారు. ఈ మేధావులకు ఆక్స్‌ఫర్డులో ఒక కేంద్రము, లండన్‌లో ఒక కేంద్రమూ ఏర్పడ్డాయి

క్రిస్టిఫర్ రెన్ (1632-1723) అనే శాస్త్రవేత్త లండన్‌లోని గ్రెషామ్ కాలేజీలో ఖగోళశాస్త్రాధ్యాపకుడయాడు. ఆయన వారం వారం ఇచ్చే ఉపన్యాసాలు వినటానికి ఆక్స్‌ఫర్డ్ సభ్యులు లండన్ వెడుతూండేవారు. 1660 నవంబరు 28 న రెన్ ఉపన్యాసానంతరం సభ్యులు సభజరిపి "ప్రాయోగిక" విజ్ఞాన సాధనకు గాను ఒక సంస్థ నెలకొనాలని తీర్మానించి, నియమావళి తయారుచేశారు. ఈ తీర్మానాన్ని రాజైన రెండవ చార్లస్‌కు పంపారు. 1662 జులై 5 న రాజీ వ్యక్త స్థాపకుడుగా రాయల్ సొసైటీ ఏర్పడింది.

ఈ సొసైటీ ఏర్పడ్డాక ఇదొక వేడుక అయింది సరదాకోసం కొందరు "పెద్దలు" ఈ సభలో సభ్యులుగా చేరి శాస్త్ర పరిశోధన జరగవలసినచోట సాగ్లు కబుర్లుకూడా సాగించటం జరిగింది. కాని ఇందువల్ల జరిగిన నష్టంకంటె అభ్యుదయ నిరోధకులు ఈ సొసైటీకి ఎక్కువ అపకారం చెయ్యజూచారు. నిశితమైనవ్యంగ్యరచనలు రాయటంలో ఆరితేరిన జోనాథన్ స్విఫ్ట్ "గెలివర్స్ ట్రావెల్స్" అనే గ్రంథంలో రాయల్ సొసైటీని వెటకారం చేశాడు' శాస్త్ర పరిజ్ఞానంవల్ల మతం మంటగలుస్తుందనీ, విద్యావిధానం చెడిపోతుందనీ అనేకమంది ఆక్రోశించారు

అయినా రాయల్ సొసైటీ తన అంతర్గత్రుతువులనూ, బహిర్గత్రుతువులనూ తోసేస సంఘంకోసం పాటుపడసాగింది రాయల్ సొసైటీ ఏర్పడిన క్రొద్దిఏళ్ళ కాలాన్ని బొయిల్గుణములలో ప్రమాదాలనుగురించి అన్వేషణ జరిగింది. బొయిల్ తన్నేప్పుడు వెలువడే వాయువులను గురించి పరిశోధనలు జరిపి వీనివాళికి పేలుడువల్ల సంభవించే మరణాలను తగ్గించటానికి ప్రయత్నం జరిగింది. గనులలో నీటి ప్రమాదం కూడా ఉంటుంది. నీటిని తోడివెయ్యటానికి గాను ఆవిరి యంత్రముతో పనిచేసే పంపు నిర్మించటానికి దస్కాలు జరిగాయి. ఇలువంటి కృషి పారిశ్రామికయుగాన్ని దగ్గిరికి తెచ్చింది.

అదేవిధంగా ఈ సొసైటీ సముద్రపు ఆటుపోట్లను గురించిన వివరాలను సేకరించి ప్రకటించింది సముద్ర వర్తకానికి ఇది చాలా అవసరమైనది. వర్తక నావలకు మరొక ముఖ్యమైన విషయం సముద్రంమీద భూగోళ లేఖాంశాలు తెలియటం. వీనికిగాను నమ్మకమైన గడియారాలు కావాలి. కాలమానం నీరసంగా కొలవటానికి గాను అవసరమైనఏర్పాట్లను రాయల్ సొసైటీ సాగించింది. పెండ్యులంగడియారాన్ని మొదట సృష్టించినవాడు రాయల్ సొసైటీసభ్యుడు, క్రిస్టియన్ హైగెన్స్ అనే డచ్చివాడు.

ఈ రాయల్ సొసైటీ గురించి ఇంతమీరం ఎందుకు చెప్పవలసివచ్చిందంటే ప్రపంచంలో శాస్త్రవిజ్ఞానం అభివృద్ధికావడానికి, వ్యాప్తి కావడానికి ఇది ఒక కూడలిగా పనిచేసింది. అనేక రంగాలలో పనిచేసేవారు తమ తమ పరిశోధనలను కలబోసుకుని ఒకరి పరిశోధనకొకరు దోహదం చేసుకునేవారు. 1665 లగాయితు ఈ సొసైటీ పరిశోధనలను గురించి ప్రచురణలు కూడా చేయసాగింది. వీటిని ప్రజాసామాన్యం సయితం కొన్నారు. ఈ ప్రచురణలద్వారా శాస్త్రవిజ్ఞానానికి చాలా లాభించింది. యూరోప్‌లోని ప్రముఖ శాస్త్రజ్ఞులకు సొసైటీ సభ్యత్వము లభించింది. వారి పరిశోధనలకు ప్రచారం జరిగింది. శాస్త్ర జ్ఞానం అంతర్జాతీయ స్వరూపాన్ని సంపాదించ సాగింది.

మానవుడిలో జ్ఞానతృష్ణ అనాదిగా వున్నప్పటికీ శాస్త్ర జ్ఞానం 17 వ శతాబ్దం నుంచే అంతర్జాతీయతను సాధించటానికి కారణమేమిటి? మత సిద్ధాంతాలు విశ్వాసంమీద ఆధారపడినవి. తాత్విక సిద్ధాంతాలు రజువుకు వచ్చేవి కావు భూమిచుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడని ప్రచించినవారు, భూమి సూర్యుడిచుట్టూ తిరుగుతున్నదన్న వారిని సజీవదహనం చెయ్యటానికి సిద్ధపడ్డారు!

కాని 17 వ శతాబ్దంనుంచీ సాగిన శాస్త్రపరిశోధనలు ప్రయోగాల ద్వారా, ప్రత్యక్ష నిరూపణకు వీలుగా సాగాయి ఒక దేశంలో ఒక శాస్త్రవేత్త ఒక ప్రయోగంద్వారా [illegible] పెట్టిన విషయాన్ని అన్ని [illegible] వారూ అదే ప్రయోగం [illegible] రుజువు చేసుకోవచ్చు శాస్త్రజ్ఞానార్జనలో ఇది ఒకగొప్ప పరిణామం.

అంతకుపూర్వం ప్రయోగాలే జరగలేదనీ, వాటిద్వారా ఎవరూ విజ్ఞానాన్ని సంపాదించలేదనీ మనం అనుకోరాదు. చాలా వరకు యీ ప్రయోగాలు రహస్యంగా వుంచబడ్డాయి. అవి సమిష్టిసొత్తుగా లోకానికి అందలేదు. జనానికికూడా అటువంటి ప్రత్యక్ష నిరూపణలో విశ్వాసం లేదు దీనికి గలీలియో (1564-1642) మంచి నిదర్శనం. ఆయన కాలంలో శాస్త్రవేత్తలు, భూమిబరువైన వస్తువులను వేగంతో ఆకర్షిస్తుందనీ, తేలికైన వస్తువులను నింపాదిగా ఆకర్షిస్తుందనీ నమ్మేవారు. వారిలో ఏ ఒకరైనా ప్రయోగంచేసి చూపినట్లయితే అన్ని వస్తువులూ భూమి ఒకే వేగంతోనే ఆకర్షిస్తుందనరుజువయేదే విడివడటం ప్రీస్ట్లీ గమనించాడు. దీన్ని ఏమనాలో తోచక ఆయన "ఫ్లాజిస్టాన్ రహిత వాయువు" అన్నాడు. ఇది ప్రాణవాయువు తప్ప మరేమీకాదు. కాని అటువంటి వాయువు ఒకటి ఉన్న సంగతి అప్పటి శాస్త్రవేత్తలకు తెలుసును.

ఇదే సమయంలో హెన్రీ కావెండిష్ (1731-1810) మరొక వాయువును కనిపెట్టినందుకు "మండే వాయువు" అని పేరుపెట్టాడు. ద్రావకాలలో జింకు ముక్కలనేసి ఈయన ఈ వాయువును ఉత్పత్తి చెయ్యటమే గాక, ద్రావకం ఏదైనా జింకు ప్రమాణాన్నిబట్టి "మండే వాయువు" ప్రమాణం వుంటుందని ఈయన సూక్ష్మమైన ప్రయోగాల ద్వారా నిరూపించాడు. అంతేగాక ఆయన యీ మండే వాయువును మామూలు గాలితో కలిపి ఒక జాడీలో పేల్చగా మిశ్రమ వాయువు ప్రమాణం తగ్గడంతోబాటు జాడీ లోపలి భాగంలో నీటితుంపరలున్నాయి. కావెండిష్ కనిపెట్టిన "మండే వాయువు" హైడ్రోజన్.

ఆయన ఇంకా ఈ విషయాలు ప్రయోగాలమూలంగా కనిపెట్టాడు. ప్రీస్ట్లీ కనిపెట్టిన "ఫ్లాజిస్టాన్ రహిత వాయువు", తానుకనిపెట్టిన "మండే వాయువు" కలిసి నీరుఅవుతుంది. నీరు మూలపదార్థంకాదు. ప్రీస్ట్లీ కనిపెట్టిన వాయువు మామూలుగాలిలో అయిదింట ఒక వంతున్నది "మండే వాయువు" ఫ్లాజిస్టాన్ అయి వుంటుందనుకున్నాడు కావెండిష్ :...

శాస్త్రీయ జ్ఞానం సంపాదించటంలో ప్రయోగాలూ, సిసలైన కొలతలూ, తూకాలూ ఆరంభమయాయిగాని తెలుసుకోవలసింది చాలాఉంది. తెలిసింది బహుతక్కువ. తప్పుడు సిద్ధాంతాలు చాలా అమలులో వున్నాయి. ఫ్లాజిస్టన్ సిద్ధాంతం అడుగడుగునా అడ్డంగా వుంది. రసాయనాలకు నిర్దిష్టమైన నామకరణంకూడాలేదు. ఒక శాస్త్రవేత్త ఏ పదార్థం గురించి మాట్లాడుతున్నదీ ఇంకొ శాస్త్రవేత్తకుస్పష్టంగా తెలీదు!

ఈ అయోమయాన్ని తొలగించి రసాయన విజ్ఞానమనే కీకారణ్యంలో దారులు ఏర్పాటు చేసినవాడు లవాయిసియర్ అనే ఫ్రెంచి శాస్త్రవేత్త. అంటోన్ లవాయిసియర్ ఫ్రెంచి ప్రభుత్వోద్యోగిచే, తుపాకి మందు తయారీపై అజమాయిషీ చేసేవాడు. ప్రీస్ట్లీ ఈయనను కలుసుకుని తాను కనిపెట్టిన "ఫ్లాజిస్టాన్ రహిత వాయువు" గురించి చెప్పాడు. 1770 నుంచీ లవాయిసియర్ కొన్ని ప్రయోగాలుకన అనేక అమూల్యమైన విషయాలుకనిపెట్టాడు. పదార్థం నిత్యమనే సిద్ధాంతాన్నికూడా ప్రతిపాదించాడు ఈయన చేసిన ప్రయోగాలలో తేలిన విషయాలేమంటే

1 వస్తువులు మండి బూడిదయినప్పుడు వాటిబరువు ఎంతవరకైతే పెరుగుతుందో, అంత బరువు చుట్టూ ఉండే గాలినుంచి తరుగుతుంది.

2. గాలిలోఉండే వాయువులలో ఒకటి మాత్రమే మండేవస్తువులతో సంయోగం పొందుతుంది అది పోగా మిగిలిన గాలిలో ఏ వస్తువూ మండలేదు. ఆ గాలిలో ఈ పిరికూడా ఆడదు.

లోహాలను కాల్చగా వచ్చే భస్మాలు మూలపదార్థాలుకావు, యౌగికాలు

ఈయన 33 మూలపదార్థాలను నిరూపించాడు. ఈయన జీవితం గ్రేంచి విప్లవానికి బలిఅయింది గ్రేంచి రిపబ్లిక్‌కు శాస్త్రజ్ఞులతో పనిఉండదనే నమ్మకంతో ఈయనను 1794 లో "గిలోటైన్" చేసేశారు.

తరవాత జాన్ డాల్టన్ (1766-1844) అనే బడిపంతులు రసాయన శాస్త్రంలో పరమాణు సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టాడు. పదార్థాలమధ్య రసాయనికి సంయోగం కలిగితే ఆ సంయోగం ఆయా పదార్థాల పరమాణువుల మధ్య జరిగినట్లుగా భావించాలని ఈయన ప్రతిపాదించాడు. ఇంతి ప్రాణవాయువును ఇంత హైడ్రోజన్‌తో జతచేస్తే నీరు ఏర్పడుతుంది. ప్రాణ వాయువు పరమాణువులకూ హైడ్రోజన్ పరమాణువులకూ మధ్య సంయోగం కలిగితేనే నీరు ఏర్పడుతుంది. ఒక పదార్థం తాలూకు పరమాణువులు అదే సంఖ్యల మరొక పదార్థ తాలూకు పరమాణువులతో సంయోగం పొందుతాయి, లేదా రెట్టింపు సంఖ్యతో, మూడింతలు సంఖ్యతో సంయోగంపొందుతాయి — ఒకటిన్నర రెట్ల సంఖ్యతోగాని, రెండుంబావు రెట్ల సంఖ్యతోగాని సంయోగం పొందలేవుఇంతి ప్రాణవాయువుతీసుకుంటే అది ఎల్లప్పుడూ ఇంత హైడ్రోజన్‌తో మాత్రమే సంయోగం పొంది నీరుగా తయారవుతుంది. వాటి పరస్పర తూకాలలో మార్పుండదు. పరమాణువు ప్రమాణం ఎంత ఉందో ఎవరూ చెప్పలేరు. కాని హైడ్రోజను పరమాణువు బరువుకు ప్రాణవాయువు పరమాణువు బరువు ఎన్నిరెట్లో సులువుగా చెప్పవచ్చు ఇదే విధంగా అన్ని మూలపదార్థాల పరమాణాల బరువునూ హైడ్రోజెన్ పరమాణువు బరువుతో పోల్చి అంచనా కట్టవచ్చు.

డాల్టన్ ప్రతిపాదించిన ఈ విషయాలన్నీ ప్రయోగాలతో రుజువుకావటమేగాక, రసాయనశాస్త్రం అభివృద్ధి చెందటానికి అద్భుతంగా తోడ్పడ్డాయి.

కథానిక:

కలతిన హృదయాలు

"పాపాయి"

'బాబు' అప్పుడే నిద్రనుండి లేచి యేడ్పు ప్రారంభించాడు. ఆ యేడుపు విని లోపల యేదో పని చేస్తున్న దాది ఎక్కడి పనక్కడ వదిలేసి పరుగెత్తుకుంటూ వచ్చింది. "నిద్ర లేచావా బాబూ!" అంటూ బాబు నెత్తుకుని పాలిచ్చి సముదాయిస్తూ వుంది. ఇంతలో జమీందారు గారిభార్య పార్వతమ్మ పత్రిక చదువుకుంటూవచ్చి "ఏమే! పిల్లవాడలా వుడ్డబట్టి యేడుస్తూంటే యిందాకా లోపల యక్కడదచ్చావ్?" అని అరిచింది. దాది భయపడుతూ "బాబు యిప్పుడే నమ్మలేదిందీ! అయ్యగారు పూరెత్తుంటే బట్టలు పెట్టెలో సర్దుతున్నా. బాబు యేడుపు వినంగానే వచ్చేశానండి" అంది. పార్వతమ్మ ముఖం చిట్లిస్తూ "ఏడిశావులేగాని బాబుకు త్వరగా నీళ్ళుపోసి ముస్తాబు చెయ్. మా పెద్దన్నయ్యగారొస్తున్నారు బాబుని చూట్టానికి" అని ఆజ్ఞాపించి లోనికి వెళ్ళిపోయింది.

దాది బాబుకి నీళ్ళుపోసి చక్కగా ముస్తాబుచేసి ముద్దాడుతూ వుంది. ఇంతలో పార్వతమ్మ అన్న సుందరయ్యగారు వచ్చారు. అన్నగారు వచ్చిన అలికిడివిని కాబోలుఆమెలోపల్నుంచి వచ్చింది. 'రా అన్నయ్యా! కూచో!" అని మర్యాద చేసింది. దాదివైపు చూసి "ఏమేవ్! అట్లా గుడ్లు మిటకరించి చూస్తావే! బాబు నిలా యిచ్చి కాఫీ తీసుకురా పో!" అంది. దాది బాబుని పార్వతమ్మ కందించి లోనికి వెళ్ళిపోయింది. పార్వతమ్మ బాబుని అన్నగారి కందించింది. బాబు భయంగా అటూ యిటూ చూస్తూ ఏడ్పు మొదలెట్టాడు. సుందరయ్యగారు బాబుని ఎంత సముదాయించినా ప్రయోజనం లేకపోయేసరికి "నువ్వు తీసుకోమ్మా! నేను కొత్త గదూ! అందుకని యేడుస్తున్నాడులా వుంది" అన్నాడు. పార్వతమ్మ బాబుని తీసుకుంది. కాని బాబు ఏడ్పు మానలేదు. సరికదా మరింత బిగ్గరగా యేడ్వటం మొదలెట్టాడు. పార్వతమ్మ వాడి నెంత సముదాయిద్దామని ప్రయత్నిస్తే వాడు యింకా అంతపెద్దగా యేడుస్తున్నాడు. పార్వతమ్మకు ప్రాణం బిగికింది. కోపం, చిరాకు పట్టలేక బాబు పాలబుగ్గల్ని గట్టిగా సాగదీసి "ఛీ పాడుపిల్లాడా!" అని చీదరించుకొని సోఫా మీద ఎత్తి కుదేసింది. అది చూచి సుందరయ్య నొచ్చుకుని "అడేంటమ్మా! పసికందు నలా తిడతావ్?" అన్నాడు. "లేకపోతే చూడన్నయ్యా! వెధవఏడుపూ వీడూ!" అన్నాడు! చెవులు చిల్లులు పడుతూంటే!" అంది.

ఇంతలో దాది కాఫీ తీసుకుని వచ్చింది పార్వతమ్మ కోపంతో "ఏమే! పిల్లవాడికి కిడుపునిండాపాలివ్వలేదా?" అని అరిచింది. దాది "లేదమ్మా! కిడుపునిండుగానే యిచ్చానమ్మా?" అంది భయపడుతూ. పార్వతమ్మ మరింత మండిపడుతూ "మరయితే యెందు కేడుస్తాడు ముప్పొద్దులా దున్నపోతులా పడి తింటూ పిల్లవాడికి కాసిని పాలివ్వటానికి యేం తీపరమొచ్చిందే!" అంటూ దాది చేతికి బాబునందించి "ఊరి మళ్ళీ కాసిని పాలివ్వు" అని ఆజ్ఞాపించింది. బాబు దాదిచేతికి రాగానే యేడుపు మానివేశాడు. దాది పాలివ్వబోతే తాగకుండ దాదినోట్లో వేళ్ళుపెట్టి ఆడుకుంటూ కిలకిలా నవ్వాడు. అది చూచేసరికి పార్వతమ్మ, సుందరయ్య-యిద్దరూ ఒక్కసారిగా నివ్వెరపడిపోయారు. దాది బాబుని తీసుకొని లోనికి వెళ్ళిపోయింది.

సుందరయ్య చెల్లెలువైపు చూశాడు. పార్వతమ్మ సిగ్గుతో తలవంచుకుంది "నువ్వుచేసేపని నాకేమీ బాగుండలేదమ్మా!" అన్నాడు ఏదో ఆలోచిస్తూ

మరుసటిరోజు ఉదయం దాది లోపల పనిచేసుకుంటూండగా బయటనుంచి ఎవరో ఏడుస్తున్నట్లు విని పించింది. ఆ యేడుస్తున్నది బాబు అని గ్రహించి కిలకిలా ఆశ్చర్యంతో పైటికొచ్చి చూసింది. పార్వతమ్మ బాబుని కన్నతీసుకుని కొడుతూ "ఛీఛీ! ఆ మాలపిల్లలను యిల్లుదాకా తెస్తావట్రా?" అని అరుస్తోంది. బాబు యేడుస్తూ "అమ్మా!" అని పిలుస్తున్నాడు. ఆ దృశ్యంచూసి దాది హృదయం తిల్లుడిల్లిపోయింది. కిలకిలా బాబుకి అడ్డంగా వెళ్ళి "అమ్మగారూ! బాబుని కొట్టకండి! పాపం! ఏం తెలియక వెళ్ళాడు" అని బాబుని ఎత్తుకుంది.

అదిచూచి పార్వతమ్మ మండిపడి "పాడుముండా! మా బాబుని అన్ని విధాలా నువ్వే చెడగొడుతున్నావ్! అయినా పల్లవాడిని కొట్టకుంటానను, కొరుక్కుంటానను, నరుక్కుంటానను. సభ్య సభ్యేతరవే అడ్డంగావాదిస్తావ్" అని దాది చేతిలోవున్న బాబు చెక్కపట్టి లాగి మరిరెండు తగిలించింది. "అమ్మా! అమ్మా!" అని బాబు యేడుస్తూంటే దాది హృదయం తరిగిపోయింది. కాస్త పట్టిగానే అంది "పిల్లవాడు ఏం చేశాడమ్మా! అలా చావబాదుతారు?" అని బాబుని తీసుకొని లోపలికి వెళ్ళిపోయింది. పార్వతమ్మ గ్రుడ్లుమిరుముతూ "ఆడదాన్ని చాలవరకు వచ్చిందే వ్యవహారం! నా బిడ్డను నా యిష్టం వచ్చినట్లు చేసుకుంటా! నీకెందుకు! నడు బయటకు నడు! మళ్ళీ యీ యింట్లో కాలు పెట్టాకంటే పళ్ళు తీయిస్తా జాగ్రత్త!" అని దాది మెడబట్టుకొని బయటకు గెంటి పిల్లవాడిని తీసుకొని లోపలికి పోయింది.

బాబుకి తల్లికొట్టిన దెబ్బలతో, గాడి దిగ్గర లేని దిగులుతో ఆరాత్రి జ్వరం వచ్చింది. ఆ రాత్రంతా "అమ్మా! అమ్మా!" అని ఒక్కటే కలవరించాడు. ఆకోపంలో ఒక్కటి తెలియక కొట్టాంకే కాని ఎందుకు కొట్టానా అని తర్వాత యింతో విచారించింది పార్వతమ్మ.

బాబు "అమ్మా!" అని పిలిచినప్పుడల్లా పార్వతమ్మ కన్నీళ్ళు కారుస్తూ "నేనే బాబూ! నీఅమ్మను! ఏదీ ఒక్కసారి మళ్ళీ 'అమ్మా!' అని పిలవు బాబూ!" అని బాబు తల నిమురేది. బాబు ఆమెచేతిని విదిలించి వేస్తూ "ఛీ! నువ్వు మా అమ్మవి కాదు. నువ్వు మా అమ్మని వెళ్ళిగొట్టావ్. నువ్వు దయ్యానివి! భూతానివి!" అని కేకలేస్తూ 'అమ్మా' అని దాదిని తలచుకొంటూ బావురుమని యేడ్చేవాడు. బాబు అలా మాట్లాడేసరికి పార్వతమ్మ దుఃఖాన్ని ఆపుకోలేక తలను మంచపుకోడుకేసి బాదుకొని ఏడుస్తూ "కాదు బాబూ మీ అమ్మని నేనే"అంది బాబు తలూపుతూ "కాదు. నువ్వుఅబద్ధాలకోరువి, నువ్వు నా కిక్కర్లైదుపో! నువ్వు నా దగ్గర్నుంచి లేచి వెళ్ళిపో! లేకపోతే చచ్చిపోతాను" అని పిచ్చిగా అరుస్తూ బాబు యేడుస్తున్నాడు. ఇక పార్వతమ్మ యేమీ చేయలేక తన మంచం దగ్గరకు వెళ్లిపోయింది. కాని ఆ మెకు నిద్రపట్టటం లేదు. బాబు తిండికిలా యెందుకు మారమయ్యాడో అర్థంగాక ఆమె యింతగానో యేడ్చింది. ఎప్పుడో తన అన్నగారు చెప్పిన మాటలు గుర్తుకొచ్చినై. దాంతో ఆమె దుఃఖం పొంగి పొర్లింది. కాసేపటికి ఆమె దుఃఖమంతా కోపంగామారిపోయింది అమాంతం మంచం మీదనుంచి లేచి భద్రకాళి లోకి వెళ్లి అయన్ను లేపింది. ఆయన కేమీ అర్థం గాక చూస్తున్నాడు. పార్వతమ్మ రుసరుసలతో, కోపంతో నిప్పులాళ్ళు మీదపడి యేడుస్తూ "నాకొడుకు వారు

(మిగతా 6 వ పేజీలో)

రాజకపూర్ ఫిలింస్‌వారి 'జాగ్ తెరహో'లోని దృశ్యం

ఏ. యం వారి 'భాయి భాయి'లో కిషోర్‌కుమార్, నిమ్మి

మాటలుతెచ్చిన ముప్పు

'ప్రపంచంతా ఒక కథలే, తలచుకుంటే గుండె పగిలిపోతుంది. ఏం చెప్పుకుంటారు? నేనెలా కష్టపడ్డానో? ఎలా బాధపడ్డానో? నాగతి మాచేదెవరు? చివరికి చెరసాలం ప్రాప్తించింది. ఎవరి కిర్మలో ఎలాగుందో ఎవరి కెఱుక?" అని ఉపోద్ఘాతం ప్రారంభించాడు, ఆ గుంపులోవున్న ఒక వ్యక్తి. చూడడానికి 40 ఏళ్ళ వాడల్లే వుంటాడు. గడ్డాలు, మీసాలూ పెరిగిపోయి వైల సంస్కారం అంటే ఏమిటో అన్నా తెలియని తలవెంట్రుకలతో పోటీ పడుతున్నాయి. అతినిచుట్టూ వున్న వాళ్ళుకూడ ఇంచుమించు ఏళ్ళలోను, శరీర సౌష్టవంలోనూ, అతనికిమల్లే నే వున్నారు. అందరి ముఖాలలోను ఏదో ఒక తీరనివ్యథ ప్రతిబింబిక్తి గోచరిస్తుంది.

"నేను...గ్రామంలో నేపుట్టాను!' ఆ వ్యక్తి చెప్పటం ప్రారంభించాడు మిగిలినవాళ్ళంతా చెవులు రిక్కించి ఏం చెపుతాడో అని ఆత్రంతో, ఎదురు చూస్తున్నారు. 'మా యిల్లొక పూరిగుడిసె. గ్రామానికి ఒక మూల వుండేది. నేను పుట్టినరోజే మా అమ్మ చచ్చిపోయిందట నేనుకూడా నాడే పోతే నేడీ బాధలు పడాల్సినపని ఉండేదికాదు కాదా! 'చ్చ' చావు ఎలా వస్తుంది, ఇన్ని కష్టాలు భరించాల్సుంటే. మా అయ్య కూలీనాలీ చేసుకుంటూ ఏవో నాలుగు డబ్బులు సంపాదించుకుగావాలి, నన్నూ మా అక్కయ్యలిద్దర్ని పోషించేందుకు మా పెద్దక్కకు అప్పటికి తొమ్మిదేళ్ళుంటాయి. రెండో అక్కకు ఆరేళ్ళుంటాయేమో! చిన్నప్పటినుంచి నేనంటే మా పెద్దక్కకు ప్రాణం చిన్నక్కమాత్రం 'అమ్మను పొట్ట పెట్టుకున్న వెధవా' అంటూ నన్ను ఏవగించుకొనేది. మా అయ్య మా ముగ్గర్ని పోషించాలంటే కూలికి పోవాల్సిందేగా' అక్కడ రాళ్ళు రప్పలు మోస్తే రోజుకో పావలాచొప్పున ఇచ్చేవాళ్ళు ఆడబ్బుతోనేమా సర్దుకికూడు పెట్టాల్సుండే. అందువల్ల మా నాన్న ఒకపూట తిని, ఒకపూట తినక మాకు కడుపు నిండా కూడేట్టాంతే వాడు. మా అయ్య ఇంట్లోలేనప్పుడు మా పెద్దక్క మమ్మల్ని చూస్తూండేది. ఇలానే పది పన్నెండేళ్లు గడిచాయి.

ఒక యేడు పెద్ద కాటకం దేశం మీద విరుచుకుపడింది. మా అయ్యకు కూలిలేదు. అంతవరకూ పిల్లలచేత పనిచేయించటం ఇష్టంలేని మా అయ్య మా పెద్దక్క నలుగురిళ్ళలో పని పాటలు చేసేందుకు ఒప్పుకున్నాడు. కాని మా దురదృష్ట వశాత్తు మా పెద్దకు ఆ కాటకానికి ఆహుతి యింది. మా అయ్యకు కుడిచెయ్యి విరిగినట్లు యింది. కాని ఏంచేస్తాడు, అలానే పొట్టపట్టుకుని కూలికి తిరుగుతూండేవాడు. మరుసేడు మా రెండో అక్కకు అష్టకష్టాలూపడి పెళ్ళి చేసాడు. నేనూ కూలికి పోతూండేవాణ్ణి. కాని 12, 13 ఏళ్ళ వాణ్ణి నన్నెవరు కూలికి పిలుస్తారు? ఒకవేళ పిలిచినా కూలీడబ్బులు సరిగా యిచ్చేవాళ్ళుకారు.

♦ ♦ ♦

ఇలానే రోజులు దొర్లలేక దొర్లలేక దొర్లుతున్నాయి, మళ్ళీమీద. నన్నొక యింటివాళ్ళేపని మా అయ్య కాస్తా కన్నులు మూసాడు. నేనూ దగ్గరున్న పట్టణంలో ఒక ఫ్యాక్టరీలో కూలికి కుదిరాను. చేసే పనా గుండెలు పగిలేటట్లుండేది. ఇచ్చే కూలా గుండెనీళ్ళలోకి ఊపిరన్నా సరిపోయేదికాదు. ఏం చేస్తాను! ఒక్కరోజు నే పనిమానుకుంటే నేనే కాకుండా నాకు సంబంధించిన మరి ఆలు బిడ్డల్ని రక్షించుకునేందుకు వచ్చినవాళ్ళు రక్షకు లెవ్వరు? నోటి నుండి వెలువడ్డ మాటలే నాకు శిక్షను విధించాయి. ఏ ఇతర ప్రబలసాక్ష్యాలులేవు. అందువల్ల నాకు 10 ఏళ్ళ జైలుశిక్ష విధించింది న్యాయస్థానం. న్యాయస్థానికికళ్ళులేవు. లోకం ఏదంటే అదే రైటంటుంది. చెవులున్నా అబద్ధపు మాటల్నే వినగల్గుతుంది. అందరూ ఒకటి. నేనొక్కణ్ణే ఒకటి. అందరినోళ్లూ ఒకటి. నా నోరూ ఒకటి. అందరి మాటలూ ఒకటి. నాఒక్కడిమాటాఒకటి. ఒంటరి గాణ్ణి, బీదవాణ్ణి, పలుకుబడిలేదూ, ధనమూలేదూ! నామాట వింటుందా న్యాయస్థానం? అది న్యాయానికి స్థానమైనా అన్యాయమే అధికారం చలాయిస్తుంది. ఈ అన్యాయపులోకం నుంచి, న్యాయాన్ని అన్యాయంగాను, న్యాయాన్ని అన్యాయంగాను భావించి ఆనందించే ఈలోకం నుంచి, అంధకార బంధురమైనదీలోకం నుంచి, ధనవంతులకీ స్థానమున్న ఈ లోకం నుంచీ, అనామకులై అనాశ్రయులై నా భార్యా పిల్లలు ఇప్పటికే జీవితయాత్ర ముగించి వుంటారు!" అని ఆ వ్యక్తి ముగించారు.

ఇంతలోనే గణగణమని గంట వినిపించింది. వ్యక్తిత్వంన శించిపోతున్న ఆ స్వరూపాలన్నీ కళ్ళు నులుముకుంటూ లేచాయి చేతులతో బొచ్చెలు పట్టుకుని....

రచయిత అమర్‌నాథ్

వొప్పా?" నా కష్ట సుఖాలువాళ్ళకేం తెలుస్తాయి? ఇంట్లోఒక్కబియ్యపుగింజ లేదు. మా పెద్దవాడు 'ఆకలో' అని ఏడుస్తూంటే మా అక్కయ్య 'చీ! పీడిదుంపతెగా!' అని చీదరించుకుంటూంటే, మావాడిస్థితిని చూడలేక నా కడుపు తరుక్కుపోయింది. ఏందుకూ ప్రయోజనంలేని ఈబ్రతుకు బ్రతికెందుకు? ఆత్మహత్య చేసికోవాలనుకున్నాను. పిల్లవాడిని, సగం తెగిపోయిన నులకమంచంమీద పడి బాధపడుతున్న మా యిల్లాల్ని చూచాను. నా గుండె నీరయింది. నేనే చచ్చిపోతే వీళ్లగతేంకాను? నా మీద ఆధారపడ్డారు. నేను పోషింపవల్సిన వాళ్ళు. నా చేతకాని తనానికి నన్ను నిందించుకుని వెంటనే లేచి బయటకు బయలుదేరాను. అప్పుడే కనసంచులు కూసుతున్నాయి. ఇవ్వాళ ఏమైనా సరే నేనేతో దెబ్బలాడి, తలకాయ పగులగొట్టి అయినా డబ్బుతీసికొని రావాలి. పెళ్లాం, బిడ్డలనురక్షించాలి. అప్రయత్నంగా, ఈ మాటలే నా నోటినుండి బయటకు వచ్చాయి.

అలానె కలగబ నడుస్తూ సేఠ్ భవనాన్ని చేరుకొన్నాను. ఆసరుయాల్లో ఎవ్వరిమీదనున్న గదిలో కూర్చుండే అలవాటు. వాకిట్లో కాపలా కాచేవాడు కన్పడలేదు. లాభంలో భాగం లేదుకదా అని సంతోషిస్తూ గదిలో అడుగుపెట్టాను. నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను. ఘోరం, మహాఘోరం. దారుణం, అతిదారుణం, ఏం చెప్పమంటారు? ఇప్పటికీ నా వళ్ళు గగుర్పొడుస్తుంది. ముచ్చెమటలు పోస్తాయి. గుండెధడధడలాడుతుంది. నేనే వళ్ళంతా రక్తంతో తడిసిపోయివుంది. కెవ్వున కేకవేశాను. అంతే. ఇంట్లోవాళ్ళంతా పరుగెత్తుకొచ్చారు. అందరూ గొల్లుమన్నారు. నేనే కంగుతిన్నారు. నేనే నేనని నమ్మలేకపోయారు. నేనే ఒక నిందుప్రాణాన్ని నిలువునా చేతులారా తీసానన్నారు. నా నోటి వెంట మాటరాలేదు. ప్రాణం పోయినంత పనైంది ఇంతలో గోడ్డు మీద నోట్లోంచి వచ్చినమాటలు విన్న ఒకాయన సాక్ష్యమిచ్చారు.



రాష్ట్రంపిక్చర్స్: "హరిశ్చంద్రలో" యన్. వి. రంగారావు, లేలంగి.

కర్మఫలం

(రెండువేలేండ్లనాటి ఒక బౌద్ధ కథ)

మధ్యాహ్నార్క మండలమువలె బౌద్ధ ధర్మమానాడు మహాతేజముతో విరాజిల్లుచున్నది. ఎచ్చట బట్టినను బుద్ధదేవుని పవిత్రములగు అనుశాసనములే! శాంత్యుపదేశములే! గొప్ప గొప్పరాజులు, మహారాజులు – ధనవంతులు అహింసా ధర్మ ప్రచారమునకై భూతదయా తత్వ ప్రదర్శనమునకై, దత్తుచిత్తులై యుండిరి. వేలకొలది శ్రమణులు (బౌద్ధసన్యాసులు) ఎచ్చట బట్టినవచ్చట్ల ప్రత్యక్షమై అహింసా తత్వమును భూతదయా పరత్వమును లోకమున కనుగ్రహించుచుండెడి వారు.

కాశీనగరమున కేగు రాజమార్గమునందు ఒక గుఱ్ఱపుబండి పోవుచున్నది. గుఱ్ఱము చాల వేగముగ పరుగెత్తుచున్నది. బండిలో యిద్దరు మాత్రమే కూర్చునియుండిరి. అందొక్కడు బండి యజమానుడు. రెండవవాడు అతని పరిచారకుడు. యజమాని పేరు పాండుజోహారీ. యొక భాగ్యవంతుడగు వర్తకునివలె ఆయన ముఖచేష్టలు–అతడు నియమిత స్థానమునకు త్వరలో చేరవలయును – అని త్వరపడుచున్నట్లు కన్పట్టుచున్నది.

ఇంతకుముందే మంచి వర్ణమొక్కటి కురిసి వెలిసినది. దీని చేతనే చల్లగాలి వీచుచున్నది. మేఘములు అపావృతములై నందున ఎండ మనోహరముగ గాయుచున్నది. చెట్లయాకులు వానినీటికి దడసి, సన్నని గాలితాకునగదలుచున్నవి. ప్రకృతి శోభ మిక్కిలి ప్రకృష్టముగనున్నది.

బండి నెఱుక ప్రదేశమునకు పోవలసి వచ్చుట చేత గుఱ్ఱము కొంచెము మెల్లగా నడువసాగినది. ఇంతలో ధనికుడు బండిలోనుండి తొంగిచూచెను. అప్పుడతనికి మార్గముగ కొండ ప్రక్కన నడచుచున్న శ్రమణుడు (బౌద్ధసన్యాసి) ఒకడు కాన్పించెను. శాంతిపూర్ణమును పవిత్ర గాంభీర్య సమన్వితమునగు నతని ముఖకాంతి ఆ ధనికుని ఆకర్షించెను. వెంటనే ఆ ధనికుడు పూజ్యభావముతో బండి దిగి ఆ సాధువును తన బండిలో గూర్చుండి ప్రయాణము చేయునని వేడెను. శ్రమణుడు అప్పటికి కేవలం దినములనుండి నిరంతరములగుప్రయాణముల బడలి యుండుటచేత శ్రేష్ఠిగారి ఆదరణమున కియ్యకొనియెను. బండిలో గూర్చున్న పిమ్మట శ్రేష్ఠికిని శ్రమణునకునును బౌద్ధవిజ్ఞానమును గుఱించిన సంభాషణము జరిగెను. శ్రమణుడు మహాత్ము బుద్ధదేవుని విజ్ఞానధరితమగు యుపదేశములను విప్పి చెప్పసాగెను. శ్రేష్ఠి ఆనందపరత ననుభవించుచుండెను. ఇంతలో హఠాత్తుగ శ్రేష్ఠిగారిబండి నిలిచిపోయింది. కనట మొక్కటి త్రోవ కడ్డముగ పడియున్నది.

గౌతమబుద్ధుడు,

— శ్రీ వి. ఇ. శర్మ

విరిసి పడిపోయిన బండి దేవలుడను కాపువానిది. దేవలుడు బండి నిండుగ బియ్యపుమూటలను వైచుకొని ప్రొద్దుపొడిచెడి లోపుగనే వారణాసి చేరవలసి యున్నది. కాని బండి చిలయూడిపోవుటచేత చక్రం పడిపోయి బండి కూలుట తటస్థించినది. దేవలుడు ఒంటరివాడు. చుట్టుప్రక్కల మరెవ్వరును సాయపడువారు లేరు. ఇట్టిస్థితిలో అతడొక్కడే బండిని ఎక్కచేసికొనుటకు ప్రయత్నించుచుండెను.

కాపువాని బండిని త్రోవనుండి తొలగించినగాని తన బండిపోవుటకు వీలులేదని శ్రేష్ఠికి తోచినది. వెంటనే అతడు కోపప్రస్ఫురితమగు స్వరముతో ఏ మించకను చూచెదవేమి? బండిపైగల బస్తాలను క్రింద దొర్లించి బండిని అవలకు త్రోలివేయుము. కానీ, త్వరగా పోవలయును అని తన సేవకున కాజ్ఞాపించెను.

ఒక్కచూపులతోనే దేవలుడు తన గోడు చెప్పుకొన్నాడు: సెట్టిగారూ! త్రోవయంతయును ఉలుకగ్గున్నది. బస్తాలను బురదలో త్రోయకుడు. బాబూ! బియ్యము అన్నియును పాడైపోవును. దయతో ఒక్కనిముసము ఆగండి. నా బండిని తప్పించుదును".

కాపువాని మాటలవలన సెట్టికి దయపుట్టుటకు బదులుగ కోపము రెట్టించెను. దీనిని కనిపెట్టి బండితోలువాడు బస్తాలను బలవంతముగ బురదలో దొర్లించి తన బండిని తప్పించుకొని పోయెను. ఈ స్థితి ఎంతను కన్నులారగాంచుచు తానింతవరకు నుపదేశించిన బుద్ధదేవుని యుపదేశములు పెట్టి విషయమున పని చేయుచేమోయని ఆతురభావముతో నా సన్యాసి కనిపెట్టియుండెను. కాని ఆ యాశ నిరాశయైనది. సన్యాసివెంటనే బండినుండి క్రిందికి దుమికెను. "సెట్టిగారు! క్షమింపుడు. ఇక నేను మీతో కలసిరాజాలను. తాము వివేకంతోడితో నన్నింతవరకును బండిపై నెక్కించుకొంటిరి. కనుక నా ఆయాసము చాలవరకు తగ్గినది. తామీ కాపువాని కొనరించిన అన్యాయమును తొలగించుటకై నేను బండినుండి దిగితిని. తాము దయచేయుడు. తమకు బదులుగ నేనితనికి దోడ్పడి తామొనర్చిన అన్యాయమును తొలగించి యీ ఋణమును తీర్చెదనై చెదను" అనెను. కాని శెట్టిగారా సన్యాసి మాటలను సరకుసేయకయే వెడలిపోయెను.

సన్యాసి ఆ కాపువానికి తోడ్పడ సాగెడు. మున్ముందు బండిని చక్కజేసెను. అటుతర్వాత బురదలో దొర్లిన బస్తాలను బండికెక్కించెను. పగిలిన బస్తాలలోని బియ్యమును వీలైనంతవరకును పోగుచేయ సాగెను. క్రమ క్రమముగా వారిద్దరి పరిశ్రమచేత నాకార్యము చక్కబడినది. కాని కాపువాని ఖేద మించకను ఉపశమిల్లలేదు. అతడు సన్యాసితో తన నిరపరాధితను, శ్రేష్ఠి యొక్క దుండగమును చెప్పుకొనెను.

♦ ♦ ♦

వారణాసియందు మల్లికుడను యొక వ్యాపారి గలడు. అతడు పాండుజోహారికి భ్రాతాదారుడు. పాండుజోహారీని చూడగనే మల్లికుడేడ్చుచు చెప్పుకొనసాగెను. "అయ్యా! నేనిటువైని మీతో వర్తకము చేయజాలను. నేనిప్పుడు గొప్పచిక్కులో నున్నాను. మహారాజుగారికి స్వంత యుపయోగమునకై గంచిబియ్యమును సప్లయి చేయుటకొప్పుకొన్నాను. కాని బియ్యము దొరకలేదు. నాకైగల యీస్వల్పచేత ఈ యూరవర్తకు డింకొకడు పట్టణమునగల బియ్యమునంతను ముందుగనే కొనివైచినాడు. ఇకనాకు యిచ్చట యుకకింజాడున లభించునట్లులేదు. మహారాజుగారి రేపు తెల్లవారుఝామునకే బియ్యము తెచ్చితీరవలయును సుమా! ఏమిచేయుదును".

మల్లికుడీ మాటలను చెప్పుచుండగనే పాండుజోహారికి తన మొహరీల మాట జ్ఞప్తికి వచ్చినది. వెంటనే అతడు లికిపడి వెదుకసాగెను. చుండూకాపెట్టెలో – బండిలో – మూటలో యింకను ఎందెందో వెదకెను. కాని మొహరీలమూట కనుంపడదు. ఇక చేయవలసిన దేమున్నది? కొంచెము సేపు ఆలోచించినాడు. పాండుజోహారీ తన నౌకరును మహాదత్తుని పిలచి మొహరీలమూట తెమ్మనెను. అతడు తా నెలుగనవెను.

జోహారీ అతనివై పడేహించి రక్షకభటుల కతని నప్పగించి మహోగ్రముగ లెన్నింపసాగెను. మహాదత్తునకు అపరిమితముగ దెబ్బలు తగిలెను. తన నిర్దోషితను చెప్పుకొనెను. ఆయనను యింతలో దెబ్బలు ఆగినవా? లేదు. ఇంకను దెబ్బలు. మహాదత్తు ఇకనిలువలేక నోట నెత్తురు క్రక్కుచు పడిపోయెను.

ఇంతలో దేవలుడచ్చటికి వచ్చి మొహరీల మూటను శెట్టిగారికి అనగా పాండుజోహారికి సమర్పించెను. అందరును ఆశ్చర్యచకితులైరి. జోహారీ నిర్విణ్ణుడయ్యెను. మహాదత్తుడు వదలిపెట్టబడెను. కాని అతడొక నిమిషమైన నటనిలువక మూలుగుచు వెడలిపోయెను. మల్లికుడను దేవలుని యొద్ద కావలసిన బియ్యమునుకొని మహారాజుకు పంపెను. జోహారీ అనేక విధముల దలపోసికొనుచు బౌద్ధ సన్యాసిని వెదకికొనుచు పోయెను. అతి ప్రయాసపైని ఆశ్రమమున కలసికొని నమస్కరించి క్షమింపనేడుకొనెను. శ్రమణుడు నతని పశ్చాత్తాపమును గమనించి మరల చేరదీసి యతనికి సంపూర్ణముగ విజ్ఞానము కలుగునట్లు అనుగ్రహించెను. పిమ్మట జోహారీ సమధికగతి తత్వజ్ఞుడై తన ద్రవ్యము నంతను ఖర్చుపెట్టి, కౌశాంబీ నగరములో ఒక ఆశ్రయము కట్టించెను. దానియందు బుద్ధుమహాత్ముని యుపదేశములను లోకులకు బోధించుటకై గొప్ప గొప్పమహాత్ములను, పండితులను, తత్వవేత్తలను నెలకొల్పెను.

కౌశాంబీ నగరమునందు జోహారీ గట్టించిన విహారము చాల ప్రసిద్ధికెక్కినది. అప్పటికి నిరంతరమును దూర దూర ప్రదేశముల నుండి యనేకులు విచ్చేసి ధర్మతత్వమును తెలిసికొనుచుండిరి. దీనితోబాటు పాండుజోహారీ ధర్మాత్ముడనియును, నిపుణుడగు వ్యాపారి యనియును ప్రసిద్ధిగాంచెను.

కౌశాంబీ నగరమునకు అనతిసమీపమున మరొక రాజుగారి రాజధానియుండెను. ఆయన పాండుజోహారీ ద్వారా బహు మూల్యమగు రత్నకిరీటము నొకదానిని చేయింప నాజ్ఞాపించెను. జోహారీయును అందుల కొప్పుకొని సాధ్యమైనంత త్వరలోనే రత్నకిరీటము సిద్ధము చేయించెను. దానిని చూపరులు నలువది కోట్లకు వైబడి యుండునని వెలగట్టిరి. ఇంతటి విలువగల యీకిరీటమును తానే స్వయముగా తీసుకొనిపోయి రాజుగారికి సమర్పించి రావలయునని పరిమితి సహాయుడై జోహారీబయలుదేరెను. కాని సూర్యమధ్యమున నాతడు దొంగలచేత బిక్కుకొనియెను. జోహారీ ఆదొంగల నుండి తప్పించుకొనుటకై చేసిన ప్రయత్నము లన్నియును బూడిదలోని పన్నీటివలె వ్యర్థము లయినవి. రత్నకిరీటము అపహరించ బడినది. పాండుజోహారీ వ్యాకుల చిత్తుడై మరలిపోసాగెను.

పాండు జోహారీ దొంగల బాంబడిన త్రోవనే మరొక సన్యాసిహుడ ఆనాడే ప్రయాణము చేయుచుండెను. వారలలానివైనమున్న రత్నకంబళము నాసించి వెనుక నుండివచ్చి యతనిని ఒక్కమాటు మోదెరి. సన్యాసి పడిపోయెను. వారలు రత్నకంబళమును అపహరించుకొని వెడలిపోయిరి. కొంతసేపైన పిమ్మట సాధువు తెప్పరిలి చూచునప్పటికి సమీపములో ఆ దొంగలే – దొంగలింపబడిన పొమ్మను పంచుకొనుట భాగములు కుదురక గాబోలును– యొకరి నొకరు క్రుమ్ముకొనుచుండిరి. సన్యాసి తత్పర్యవసానమును కనిపెట్టియుండెను. ఇంతలో వారిలో నొక్కడుద్దండుడై తక్కిన వారి నందరను మృతినొందించెను. కాని వాడును బలమైన గాయములు తగిలి నిలువలేక మూర్ఛిల్లెను.

సన్యాసి యిక ఆలస్యముచేయక ఆ దొంగను సమీపించి అతనికి శీతలోపచారముల నొనర్చెను. కాని కొంచెమంతసేపటిలోనే ఆ దొంగ తెప్పరిలి – జరిగినపనిని తెలిసికొని – మరల కన్నులు మూసికొనెను. ఇంతలో అతనికొక స్వప్నమువచ్చినది. దానను ద్భ్రాంతుడై కిన్నులు తెరచి సన్యాసికి తన చరిత్రమును ఆదినుండి తుదివరకును వినిపింపసాగెను. ఆ చరిత్రమును విని ఆ సన్యాసి అతనిని జోహారీ వర్తకుని సేవకుడగు మహాదత్తునిగ గుర్తించెను. కాని, అది మహాదత్తుని జీవితమునందు చివరగడియ. మరణించుచు ఆ మహాదత్తుడు తాను చేసిన గుర్తయమునకు పశ్చాత్తాపము – సన్యాసి చేతిని బట్టుకొని "అదిగో! చూడుడు. ఆ చెట్టు క్రింద యిప్పుడు దోచుకొనితెచ్చిన పాండుజోహారీ రత్నకిరీటమును పూడ్చినాము. మహాత్మా! తాము దానిని కొనిపోయి జోహారికి చేర్చి క్షమింప ప్రార్థించి తినని చెప్పుడు. ఇక నేను నా చేసిన కర్మఫలము ననుభవింప బోవుచున్నాను. మహాత్మా! కర్మఫలానుభవమునందు నాకు దృఢచిత్తత కలిగియుండునట్లు అనుగ్రహింపుడు" అనుచు మహాదత్తుడు మరణించెను.

మహాదత్తుడు చెప్పినట్లుగా ఆ సన్యాసి ఆ కిరీటమును గొనిపోయి పాండు జోహారికి సమర్పించెను. పాండు జోహారీ, నష్టద్రవ్య లాభమునకు చాల సంతసించెను. కాని అతనికి ఆమరణమును దేవల, మహాదత్తుల యెడ తానొనర్చిన దౌర్జన్య వృత్తాంతము మరపునకు రాలేదు. ఈ చింతలోడనే చాల కుమిలి కుమిలి పిమ్మట మరికొంత కాలమునకు పాండుజోహారీ గూడ మహాశయ్య నలకిరింప వలసి వచ్చెను. అప్పుడతడు తాను గట్టించిన కౌశాంబీలోని విహారపు గోడపై యీ కథయంతయును చెక్కించి, దాని క్రింద మకుటప్రాయముగా నీ క్రింది శ్లోకమును ప్రకటింప వలసినదని అనుచరుల కాదేశించి సమాధిస్థుడయ్యెను. అనుచరులట్లే గావించిరి.

స్వకర్మ వశతోనిత్యం భుంక్తేజంతు సుఖాసుఖం తస్మాదను ద్విగ్నమనాశ్చరే త్రాప్తి స్సమా హితః॥

జి. ఎం. గంగన్న
ఎమ్మిగనూరు



ఎవరిసొమ్ము?

అనగా అనగా వీరాపురంలో వీరమ్మ అనే వొక్కవాడు ఉండేవు. అతను ఆ వూరికల్లా పెద్దవాడు. కుంచి పాడివుంది. ఆవులు గేదెలు ఉన్నవి. అతనిభార్య వీరమ్మ దగ్గరనగరానికి వెళ్లి పాలు అమ్ముతూ వచ్చేది. నగరానికి పోయేదారి మధ్యలో వాగు ఒకటి వుంది. వీరమ్మ ప్రతిరోజు వచ్చి వాగులో శేరుపాలకు రెండుశేర్ల నీళ్ళు కలిపి నగరానికిపోయి అమ్మి వచ్చేది. కొన్ని రోజుల తర్వాత బాగా డబ్బు జమ అయింది. రెండు బంగారు గంటీలు చేయించుకొని చెవులకు పెట్టుకున్నది. ఒకరోజు ఉదయము పాలు పట్టుకొని నగరానికి వస్తుండగా మధ్య వాగులో ఒక గంటీ పడిపోయింది. వీరమ్మ వెతకడము మొదలు పెట్టింది. ఎంతవెతికినా గంటి దొరకడములేదు. కొన్ని నిముషాల తర్వాత వాగులో నుండి వాగు దేవర బయటకువచ్చి ఏమిటీ వెతుకుచున్నావని వీరమ్మను ప్రశ్నించింది. ఇందులో నాగంటి పోయిందని చెప్పింది వీరమ్మ. అది నీ సొమ్ముకాదు నాసొమ్మేనని దేవర చెప్పింది. ఎలా అవుతుందని అడిగింది వీరమ్మ. పాలవంతుకు వచ్చినసొమ్ము నీదీ. నీళ్లువంతుకు వచ్చినసొమ్ము నాదీ అని మాయమైంది వాగుదేవర. అప్పుడు వీరమ్మ నిజాన్ని గుర్తించి ఇలాంటి పనిచేయనని చేసిన తప్పుకు చెంపలేసుకున్నది.

అందుకే మన పెద్దలంటారూ. ఇతరుల సెత్తి మనముకొడితె మన సెత్తిని భగవంతుడు కొడతాడు.

— శ్రీ కొలిపాక భీమయ్య
కాగజునగర్.

అలవాటు

ఒకప్పుడు ఒక తాబేలు, ఎండ్రకాయ రెండూ స్నేహంగా వుంటూ వుండేవి. వాటి స్నేహం దినదినాభివృద్ధి కాసాగింది.

ఒకరోజున అవి ఒక నదిదాటవలసి వచ్చింది. అందుకని...తాబేలు వీపు మీద ఎండ్రకాయను ఎక్కించుకొని నీటిమీద పోసాగింది.

అలా వెడుతుండగా ఎండ్రకాయకు ఒక దుర్బుద్ధి పుట్టింది! తాబేలుమాంసం ఎలా వుంటుందో 'రుచి' చూడాలనుకున్నది. అందుకని తాబేలు బొరుసుకు బొరియ చెయ్య నారంభించింది!

"ఏమిటా...పని?" అని అడిగింది అమాయకంగా తాబేలు.

"నీ బొరుసుకు బొరియ చేసి ... లోనికి వెళ్ళాలని ... బొరియ చేస్తున్నా!" అన్నది ఎండ్రకాయ.

"నేను చచ్చిపోతాను! అలా చెయ్యకు" అని బ్రతిమలాడింది తాబేలు.

"అబ్బే! నాకదిఅలవాటు. ఏవస్తువు నయినా తొలిచి లోపలకు పోతాను" అన్నది ఎండ్రకాయ.

తాబేలు రెండుక్షణాలసేపు ఆలోచించి, "ఓ...అలాగా! అయితే – నా 'అలవాటు' దూరు" అంటూ... అలాగే నీళ్లలోకి మునిగిపోయింది.

ఇంకేముంది! ... ఎండ్రకాయ నీళ్ళలోపడి మరణించింది!

అసలు దుష్టుఁతో స్నేహమే మంచిదికాదు! తెలియకచేసినప్పుడు, వారివల్లకలిగే అపాయాన్ని ఉపాయంతో తప్పించుకోవాలి! తెలిసిందా మరి?

శ్రీ పిళ్ళా సుబ్బారావుశాస్త్రి.

కలిసిన హృదయాలు

(రేవ పేజీ తరువాయి)

మీరే దూరంచేశారు. వెనకవ దిక్కుమాలిన మీటింగులకనీ, సినిమాలకనీ తిప్పి నా బిడ్డకు పాలిచ్చుకో నిచ్చారుకాదు" అంది. "సరిసరి! నువ్వు యిష్టంలేంది ఎందు కొచ్చావ్? నిన్ను నేనేమన్నా బలవంతం చేశానా?" అన్నాడాయన. పార్వతమ్మ యింకేమీ అనలేక యేడుస్తూ వసగదిలోకి వెళ్లిపోయింది.

మర్నాటికి బాబుకి తీవ్రంగా జ్వరం వచ్చేసింది. "అమ్మా! అమ్మా" అని ఒకటే కలవరిస్తున్నాడు. పార్వతమ్మగారు భయపడి డాక్టరుకు కబురంపింది. ఆయన మందివ్వబోతే బాబు వద్దని నానాగోల చేశాడు. డాక్టరు విసుగెత్తి పార్వతమ్మగారివైపు చూశాడు. పార్వతమ్మ ఏమీచెప్పలేక కళ్ళనీళ్ళు నింపింది. బాబు అమాంతం మంచం మీదనుంచి లేచి పార్వతమ్మగారి కాళ్ళమీద పడి "మా అమ్మని ఒక్కసారి చూపించండీ! మీకు దణ్ణం పెడతానండీ!" అని ఏడ్చాడు. తనను "ఏమండీ!" అని పిలుస్తున్నాడు కొడుకు! తన బాబు! ఆ పిలుపు విని ఆమె హృదయం తుక్కుపోయింది డాక్టరు ఆశ్చర్యంతో "అయితే యీ పిల్లవాడు మీ అబ్బాయి కాదాండి!" అని అడిగాడు. పార్వతమ్మ పొంగి వస్తూన్న దుఃఖాన్ని ఆణచుకుంటూ "కాదు! మీరు వెళ్ళిపొండి!" అంది. డాక్టరు ఆయోమయంగా చూస్తూ వెళ్ళిపోయాడు. డాక్టరు వెళ్ళిపోగానే పార్వతమ్మ బాబును లేవనెత్తి కావులించుకుని ఒక్కసారి బావురుమంది. ఏడ్చు దిగమింగుకుంటూ "తప్పకుండా పిలుస్తాను బా బూ! మీ అమ్మని!" అంటూ బయటకు పరుగెత్తింది.

కాసేపటికల్లా పార్వతమ్మ దాదిని వెంటబెట్టుకొనివచ్చి, బాబుమంచం మీంచిలేచి "అమ్మా!" అని దాదిని కౌగలించుకున్నాడు. దాది రుద్ధకంఠంతో "బాబూ!" అంది. ఆ దృశ్యం చూస్తూ పార్వతమ్మ నిళ్ళందుగా కన్నీళ్లు కార్చింది. కాసేపాగి "దాదీ! బాబు నీ వాడే! నాకొడుకు కాదు. నన్ను నువ్వు క్షమించు" అని దాది చేతుల్లో మొఖం పెట్టి ఏడ్చింది. దాదిపార్వతమ్మ లెనలా గౌరవిస్తూన్నందుకు కిలకరపడుతో "కాదమ్మా బాబుసీవాడే" అంది యెలాగో. పార్వతమ్మ యేమీ మాట్లాడలేదు. అందుకనే మళ్ళీ అంది "కాదుదాదీ వాడు నీ బిడ్డే" అని.

"అలా అనకిండమ్మా! నేను దాసీ దాన్ని. ఏదో పెంచిన మమకారం మమ్మల్నిలాడేసింది. అంతేగాని యీ బిడ్డ ఎప్పటికీ నీబిడ్డే" అని బాబువైపు చూసి "ఏరిబాబూ మీ అమ్మని 'అమ్మా' అని పిలవుబాబూ!" అంది. బాబు మాట్లాడలేదు. దాది కోపాన్ని నటిస్తూ "అలా పిలవకపోతే నేను మళ్ళీ నిన్నిక్కడ వదిలేసి వెళ్ళిపోతాను" అని బెదిరించింది. బాబు ఆ మాటలో వులిక్కిపడి "వద్దమ్మా! నువ్వు వెళ్ళొద్దు. నువ్వు చెప్పినట్లు వింటాను అమ్మా! అమ్మా! చాలా" అన్నాడు. ఆ పిలుపుకోసం పార్వతమ్మ తపించిపోయింది. సంతోషంతో కన్నీళ్లు కార్చుతూ బాబుని కౌగలించుకుని "సరి. మళ్ళీ అను బాబూ" అంది. బాబు మళ్ళీ "అమ్మా" అన్నాడు. పార్వతమ్మ బాబుని గుండెకు హత్తుకుంది సంతోషంతో. దాదికళ్ళు ఆనందంతో చెమ్మగిల్లాయి. అయితే నాకు యిద్దరమ్మలన్నమాట!" అన్నాడు బాబు. ఒక్కసారిగా దాది, పార్వతమ్మ 'అవును బాబూ!" అని ఫక్కున నవ్వారు. బాబు కూడ చిన్నగా నవ్వాడు.

సోమరితనం పేదరికానికీ, బాధకీ కారణం. సత్కార్యాచరణంసంతోషకారణం.